

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

శనివారం 02-05-2026 పేజీలు : 16



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఎంసీ హెచ్ ఆర్ డీ లో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర నూతన డీజీపీ సీవీ ఆనంద్.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఎంసీ హెచ్ ఆర్ డీ లో మర్యాదపూర్వకం గా కలిసిన రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారు శివధర్ రెడ్డి.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఎంసీ హెచ్ ఆర్ డీ లో మర్యాదపూర్వకం గా కలిసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ( బీసీ వెల్ఫేర్) వి హనుమంత రావు.

## ఉజ్వల భవిష్యత్తుకు 'బాల భరోసా' ఒక వరశీబిబిబిజిల్లా కలెక్టర్ అంకిత్

-మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఘనంగా "బాల భరోసా"కార్యక్రమం.



6 పేజీలో...

## విద్యుత్ శాఖ పైన ఎంసీహెచ్ఆర్డీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష.

హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,ఎంపీ వేం నరేందర్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్,సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ,ట్రాన్స్‌కో CMD కృష్ణ భాస్కర్, జెన్‌కో CMD ఎస్. హరీష్, ఎస్పీడీసీఎల్ CMD జితేష్ వి. పాటిల్, మూడో డిస్కం CMD ముషారఫ్ అలీ ఫారూఖీ.



## మధు కుటుంబానికి

# డిప్యూటీ సీఎం భట్టి భరోసా

- మధుసూదన్ నిబద్ధత మరువలేనిది
- మిర్యాలగూడలో మధు నివాసానికి వెళ్లి పరామర్శించిన భట్టి విక్రమార్క
- కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన ఉపముఖ్యమంత్రి
- హైదరాబాద్‌కు జ్యోతి బదిలీ, కుమారుడికి ఉద్యోగంపై సానుకూల హామీ

4 పేజీలో...



ఉన్నతమైన విలువలు, వృత్తి పట్ల అంకితభావం కలిగిన సిపీఆర్వో మారబోయిన మధుసూదన్ కోల్పోవడం బాధాకరమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దివంగత సిపీఆర్వో మారబోయిన మధుసూదన్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉ ంటుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం మిర్యాలగూడలోని మధుసూదన్ నివాసానికి వెళ్లిన ఆయన, శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

??మధుసూదన్ భార్య జ్యోతి, తల్లి పార్వతమ్మలతో మాట్లాడిన భట్టి విక్రమార్క.. మధుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పాత్రికేయ విలువలకు మధు నిలువెత్తు రూపం. సమాజం పట్ల ఆయనకున్న దృక్పథం, వృత్తిలో ఆయన చూపిన నిబద్ధత ఎందరికో



**మేడే సూరితో హకుల సాధనకు కారికులు ఉదమిచాలి: సిపిఐ నేత గుగులోత్ రామ్ చదర్ పిలుపు**

టేకులపలి విజన్ ఆధ మే 01. పపచ కారిక దినోతవ సదరగా నిరహిచిన 141వ మే డే వేడుకలో సిపిఐ జిలా నాయకులు గుగులోత్ రామ్ చదర్ జెడా ఎగురవేశారు. ఈ సదరగా ఆయన మాటాడుతూ, మేడే సూరితో కారికులు తమ హకుల సాధన కోస వవసపై పోరాటాలకు సిద కావాలని పిలుపునిచారు. ఎనో ఉదమాలు, తాగాల ఫలితగా సాధిచిన కారిక హకులు నేడు పపచీకరణ పభావతో పభుతాల చేతులో నిరక్ష చెదుతునాయని ఆయన ఆవేదన వక చేశారు. ఈ హకుల రక్షణ కోస కారికులు ఎరజెడా నీడలో ఐకగా నిలిచి పభుతాలపై ధైరగా పోరాడాలని సూచిచారు. అలాగే140 సవతరాల కిత సాధిచిన ఎనిమిది గటల పని విధానాని రదు చేసి 12 గటల పని విధానాని అమలు చేయాలని కేద పభుత పయతిసోదని ఆరోపిచారు. దీనికి వతిరేకగా పెద ఎతున ఉదమాలు చేపటాలని కారికులకు పిలుపునిచారు. ఈ కారకమలో ఏఐటీయూసీ, సిపిఐ మడల నాయకులు ఈస నరేష్, రాబాబు, యువరాజు, కనయ, నరేదర్, కషరాజు, జి. సోనీ, అవతిక, పద తదితరులు పాలొనారు.

# కార్మికుల చెమట చుక్కే సమాజ నిర్మాణానికి పునాది

**- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**అట్టహాసంగా 'మే డే' వేడుకలు..**

**- ఆల్కాలి మెటల్స్‌లో యూనియన్ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

దుండిగల్, మే 01 (విజన్ ఆంధ్ర): తమ కఠోర శ్రమతో, అంకితభావంతో సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల త్యాగాలకు నిదర్శనమే 'మే డే' అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ఎల్పీ విప్ కేపీ వివేకానంద్ కొనియాడారు. శుక్రవారం మే డే సందర్భాన్ని పురస్కరించుకుని, దుండిగల్ సర్కిల్ డి.పోచంపల్లిలోని ఆల్కాలి మెటల్స్' పరిశ్రమలో బీఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన యూనియన్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కార్మిక జెండాను ఎగురవేసి, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రగతి చక్రం కార్మికుల చేతుల్లోనే ఉందన్నారు. ప్రతి పరిశ్రమ యాజమాన్యం కార్మికుల హక్కులను గౌరవించాలని, వారికి న్యాయమైన వేతనాలు, మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం మరియు కార్మిక విభాగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ వేడుకలో



ఆల్కాలి మెటల్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఆయనతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్లు బి.మహేందర్, ఎండి. సిద్దిక్, కె.వీరాస్వామి, ఉపాధ్యక్షులు నరేష్ చారి, సతీష్, కోశాధికారి బాలరాజు, జాయింట్ సెక్రటరీలు బసవ చారి, శీను పాల్గొన్నారు. అలాగే మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, కోల సాయి యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, డైరెక్టర్ జీతయ్య, సీనియర్ నాయకులు కోర్వి రాము, వార్డు ప్రెసిడెంట్ సుదర్శన్, నాయకులు వేణు గౌడ్, శ్రీకాంత్ యాదవ్, పెద్ద సంఖ్యలో కార్మికులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ లో పెట్రోల్ కాలి గ్రామాల్లో పెట్రోల్ అమ్మకాలు జోరు వాహనదారులకు తప్పని తిప్పలు



చిన్న శంకరంపేట(విజన్ ఆంధ్ర )01:మండల కేంద్రంలో రెండు పెట్రోల్ బంకులు ఉన్నాయి శంకరంపేట్ టౌన్ లో ఒకటి మరొకటి గవలపల్లి గ్రామంలో ఉన్నది గత నాలుగు రోజుల నుండి పెట్రోల్ బంకులు పెట్రోల్ నో బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది అత్యవసరంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్న సమయంలో గ్రామాల్లో బ్లాక్లో కొనాల్సిన అవసరం ఏర్పడింది 110 రూపాయలు పెట్రోల్ ధర ఉంటే కొన్నిచోట్ల 130 140 150 రూపాయలకు డిమాండ్ పెడుతున్నారు గమ్యం చేరాలంటే తప్పనిసరిగా పెట్రోల్ అవసరం ఇబ్బందులు పడుతూ 150 రూపాయల పెట్రోల్ కి కొనడం జరుగుతుంది జిల్లా మండల అధికారులు పెట్రోల్ బంకు యాజమాన్యంతో మాట్లాడి పెట్రోల్ బంక్ లో పెట్రోల్ అందుబాటులో ఉండే విధంగా చూడాలని వాహనదారులు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు

# కార్మిక పక్షపాతి కేసీఆర్..

**- పారిశ్రామిక ప్రగతికి ఆయనే కేరాఫ్: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**- జీడిమెట్ల వసుధా ఫార్మాలో ఘనంగా మేడే వేడుకలు**

**-బీఆర్టీయూ జెండాను ఆవిష్కరించిన బీఆర్ఎస్ ఎల్పీ విప్**

జీడిమెట్ల, మే 01 (విజన్ ఆంధ్ర ): మేడే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక, సేవా రంగాలను బలోపేతం చేసి, లక్షలాది మందికి ఉపాధి కల్పించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని వసుధా ఫార్మా యూనిట్-1లో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, బీఆర్టీయూ కార్మిక విభాగం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ అగ్రగామిగా నిలవడానికి కేసీఆర్ ప్రవేశపెట్టిన నూతన పారిశ్రామిక విధానమే కారణమన్నారు. కార్మికుల చెమట చుక్కే రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధికి ఇంధనమని, వారి సంక్షేమమే ధ్యేయంగా గత ప్రభుత్వం పనిచేసిందని గుర్తుచేశారు. తాను ఒక కార్మిక నాయకుడిగా కార్మికుల కష్టనష్టాలను దగ్గర ఉండి చూశానని, వారి న్యాయమైన డిమాండ్ల కోసం యాజమాన్యాలతో పోరాడి అనేక హక్కులను సాధించామని



వివేకానంద్ తెలిపారు. రానున్న రోజుల్లో కూడా కార్మికులకు ఏ కష్టం వచ్చినా తాను ముందుండి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. పారిశ్రామిక రంగంలో కార్మికులు, యాజమాన్యాలు సమన్వయంతో ముందుకు సాగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫార్మా యూనిట్-1 కార్మిక సంఘం నేతలు శ్రీనివాస్ (వర్కింగ్ ప్రెసిడెంట్), ప్రవీణ్ కుమార్ (జనరల్ సెక్రెటరీ), మోహన్ కృష్ణ, ప్రవీణ్, సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సిద్దిక్, గుబ్బల లక్ష్మీనారాయణ, ఏవి శేషా చారి వంటి ప్రముఖ నాయకులు పాల్గొని కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.

# హక్కుల కోసం పోరాడుదాం -- మేడే స్ఫూర్తితో శ్రామికుల ఐక్యత పిలుపు

టేకులపల్లి, విజన్ ఆంధ్ర మే 1 : శ్రామికుల హక్కుల సాధన కోసం చికాగో అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ, సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. 140వ మేడే సందర్భంగా టేకులపల్లి మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో, అలాగే అందుగులగూడెం, కుంటల్ల, కోయగూడెం, బోడు, సంపత్ నగర్ గ్రామాల్లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల కేంద్రంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు జినక బాబు జెండా ఆవిష్కరించగా, కోయగూడెంలో సిపిఎం సీనియర్ నాయకుడు కుంజ రామస్వామి, అందుగులగూడెంలో మండల కమిటీ సభ్యుడు కుంజ రమేష్, బోడు కొత్తగూడెంలో మండల కార్యదర్శి ఈసం నర్సింహారావు జెండాలను ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల



విధానాలు అమలు చేస్తూ కార్మికులు, రైతుల హక్కులను హరిస్తోందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు ఐక్యంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ, నయా కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అమెరికా, ఫ్రాన్స్ వంటి దేశాల్లో కూడా శ్రామికులు తమ హక్కుల కోసం నిరసనలు తెలుపుతున్నారని చెప్పారు. పెట్టుబడిదారీ విధానం వల్ల ఆర్థిక సంక్షోభం, నిరుద్యోగం పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాటాల ద్వారానే శ్రమజీవుల హక్కులు కాపాడుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈసం నర్సింహారావు, మండల కార్యదర్శి కడుదుల వీరన్న, సీఐటీయూ మండల అధ్యక్షుడు జినక బాబు, రామారావు, లచ్చిరాం, శోభన్, పూనెం స్వామి, చంద్రశేఖర్, గొగ్గెల బాలకృష్ణ, వెంకటేష్, రమేష్, రవి, సుధాకర్, షామిల్, నాన్ చారి, సతీష్, గణేష్, అంజి, వీరన్న, నర్సింహారావు, రాజన్న, వీరు, ఉపేందర్, వెంకటేశ్వర్లు, తిరుపతి, బాబూరావు, రాజు, నామా, నగేష్, సురేష్, భాస్కర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## నల్ల పోచమ్మ ఆలయ పునఃనిర్మాణ వేడుకల్లో వైభవం

**-బోనాలు, పసుపు నీళ్లతో మొక్కులు తీర్చుకున్న మహిళలు**

**-పాల్గొన్న టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ మొహమ్మద్ జాకీర్**

కుత్బుల్లాపూర్, మే 01 (విజన్ ఆంధ్ర); గణేష్ నగర్ డివిజన్ పరిధిలోని చెరుకుపల్లి కాలనీలో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయ విగ్రహ పునఃనిర్మాణ కార్యక్రమం శుక్రవారం (మే 1, 2026) అత్యంత వైభవంగా జరిగింది. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా నిర్వహించిన ఈ వేడుకలో కాలనీ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు, పసుపు నీళ్లను సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ పునఃనిర్మాణ సంప్రోక్షణలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళవాయిద్యాల నడుమ పసుపు నీళ్లతో ఊరేగింపుగా వచ్చి, అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కాలనీ మొత్తం భక్తిగీతాలు, జై మాతాదీ నినాదాలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ డీసీసీ జిల్లా సెక్రెటరీ మొహమ్మద్ జాకీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తిభావం వల్ల సమాజంలో శాంతి, సౌభాగ్యాలు కలుగుతాయని, ఆలయాల పునఃనిర్మాణం ద్వారా ధర్మ పరిరక్షణ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాకీర్ తో పాటు సీనియర్ నాయకులు: కిషోర్ చారి, రమేష్ యాదవ్, శ్రీనివాస్ గుప్తా, సాయి గౌడ్, తిరుపతి రెడ్డి, లక్ష్మణ్, పెద్ద సంఖ్యలో కాలనీ ప్రముఖులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు అతిథులను ఘనంగా సత్కరించారు.

## కార్మిక చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి : కొలుకుల జగన్

**-అట్టహాసంగా మే డే వేడుకలు.. జగద్గిరిగుట్టలో జెండా ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్**

కుత్బుల్లాపూర్, మే 01 (విజన్ ఆంధ్ర): అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే 1) పురస్కరించుకొని జగద్గిరిగుట్టలో కార్మిక లోకం ఉత్సాహంగా వేడుకలు నిర్వహించుకుంది. జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ వద్ద వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్మిక జెండాను ఆవిష్కరించి, కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో కొలుకుల జగన్ మాట్లాడుతూ.. అనేక పోరాటాలు, ప్రాణ త్యాగాల ఫలితంగానే కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు లభించాయని గుర్తు చేశారు. కార్మికుల సంక్షేమం కోసం రూపొందించబడిన హక్కుల చట్టాన్ని ప్రతి కార్మికుడు అవగాహన చేసుకుని, సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయమైన హక్కుల సాధనలో రాజీ పడకూడదని, సమస్యలు ఎదురైనప్పుడు ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికుల ఐక్యత ద్వారానే మెరుగైన జీవన ప్రమాణాలు సాధ్యమవుతాయని జగన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల ప్రతినిధులతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కొలుకుల జైహింద్, పాపయ్య గౌడ్, మల్లారెడ్డి, హనుమంతు, పాపిరెడ్డి, యాదగిరి, సిహెచ్ దాసు, బ్రహ్మానందం చారి, మనోజ్, ఎర్ర సైదులు, నరసింహారెడ్డి, బసవేశ్వర్, వెంకటేష్, శంకర్‌లిలి తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# శ్రమజీవుల సంక్షేమమే సమాజ సమృద్ధికి మార్గం

**- నేహ్రూ నగర్‌లో ఘనంగా మే డే వేడుకలు: కార్మిక జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**- అందరూ ఐకమత్యంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం: బిఆర్ఎస్ ఎల్పి విప్ పిలుపు**



కుత్బుల్లాపూర్, మే 1 (విజన్ ఆంధ్ర): లోకానికి వెలుగులు పంచే శ్రమజీవుల సంక్షేమమే సమాజ అభ్యున్నతికి అసలైన మార్గమని బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఉద్ఘాటించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం 129 – సూరారం డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్‌లో శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కార్మిక యూనియన్ జెండాను ఎగురవేసి, అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం, నూతనంగా ఏర్పాటైన కార్మిక సంఘం వెల్ఫేర్ అసోసియేషన్ రూపొందించిన అధికారిక లెటర్ హెడ్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ నిర్మాణంలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. "కార్మికులు తమ హక్కుల కోసం పోరాడటంతో పాటు, అందరూ ఐకమత్యంగా ఉన్నప్పుడే ఆశించిన అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రభుత్వం మరియు సంఘాల అండతో ప్రతి కార్మిక కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవాలి" అని ఆయన ఆకాంక్షించారు. కార్మిక సంక్షేమం కోసం తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో అసోసియేషన్ సలహాదారులు, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సంఘం అధ్యక్షులు బి. కిరణ్ సాగర్, ఉపాధ్యక్షులు విటల్ యాదవ్, నాగరాజు, ప్రధాన కార్యదర్శి బాపూజీ, రాజు సాగర్, కోశాధికారి దుర్గయ్య, సయ్యద్ అక్బర్, ఈ.సహదేవ్ పాల్గొన్నారు. అలాగే నాయకులు సిద్ధిక్, ఫిరోజ్, అఖిల్, నవీన్, దశరథ్, ప్రశాంత్, ముకుందం, సత్యనారాయణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోరాటాల ఫలితమే కార్మిక హక్కులు: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**-కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా మేడే వేడుకలు**

**-కార్మిక జెండాను ఆవిష్కరించిన బిఆర్ఎస్ ఎల్పి విప్**



కుత్బుల్లాపూర్, మే 1 (విజన్ ఆంధ్ర): ప్రపంచవ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం సాగించిన నిరుపమాన పోరాటాల ఫలితంగానే నేడు మనం అనుభవిస్తున్న హక్కులు సిద్ధించాయని బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) పురస్కరించుకొని శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు పారిశ్రామిక వాడల్లో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కార్మిక పక్షపాతిగా కేపీ వివేకానంద్:

జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఈస్ట్ కోస్ట్ మాగ్నెట్స్ ప్రైవేట్ లిమిటెడ్' కంపెనీలో జరిగిన వేడుకల్లో కార్మిక సంఘ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ ప్రగతి చక్రం కార్మికుల చెమట చుక్కలతోనే తిరుగుతోందని కొనియాడారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం వారి వెన్నంటే ఉండి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పారిశ్రామిక రంగంలో కార్మికులు, యాజమాన్యాలు సమన్వయంతో ముందుకు సాగినప్పుడే ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఈ వేడుకల్లో కార్మిక సంఘం ప్రతినిధులు మరియు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిలో:

యూనియన్ ప్రతినిధులు: సెక్రటరీ ఎం. శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు డి. అశోక్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసంజిత్ మండల్, జాయింట్ సెక్రటరీ దుర్గా ప్రసాద్. రాజకీయ నాయకులు: మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్. సీనియర్ నాయకులు: గుబ్బల లక్ష్మీనారాయణ, ఏవి శేషా చారి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలోని కార్మిక లోకం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ రాకతో ఉత్సాహంగా వేడుకలను జరుపుకుంది. కార్మికుల సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.

# మండల కేంద్రంలో ఘనంగా "మే" డే వేడుకలు..

కుకునూరుపల్లి, మే 01,విజన్ ఆంధ్ర : ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో "మే "డే వేడుకలు ఘనంగా జరిగాయి. మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు. కార్మికుల ఐక్యత చాటుతూ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పరిశ్రమల ప్రగతికి కార్మికులు కష్టపడే నైజం, అంకితభావం ప్రధాన శక్తి అని అన్నారు. భవన నిర్మాణ రంగంలో పని చేసే కార్మికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పనిచేస్తున్నారని, ఏ సమయంలో ఎలాంటి ఆపద వస్తుందో ఊహించలేని పరిస్థితి నెలకొందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికుల ఇన్సూరెన్స్ ను పది లక్షల రూపాయలకు పెంచడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్మికులందరు ఏ రంగానికి సంబంధించిన వారైనా బేషజాలకు పోకుండా, హక్కుల సాధన కోసం సంఘటితం కావాలన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కార్మిక, కర్షక సోదరుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ, ప్రజా ప్రభుత్వం ఎల్లవేళల సహాయ, సహకారాలు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య, ఉపసర్పంచ్ దొంతి సత్యం, వార్డు సభ్యులు రాయారపు శ్రీనివాస్, గడ్డం నరేష్, కార్మిక సంఘం నాయకులు ఈగ తిరుపతి, ఇండ్ల రాములు, రాచకొండ కనకయ్య, కాగిత నాగులు, ఇండ్ల రవీందర్, మలగల బాలనర్సు, ముత్తయ్య, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ మాలతి రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

చిన్న శంకరంపేట (విజన్ ఆంధ్ర )01:మండలం పరిధిలోని పలు గ్రామాల్లో తాసిల్దార్ మాలతి కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని దళారుల చేతిలో మోసపోవద్దని ప్రభుత్వం కొనుగోలు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ఇలాంటి లోటు పోట్లు లేకుండా తగు చర్యలు తీసుకుంటానని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ వినయ్ కుమార్ ఆకుల సంతోష నవీన్ కుమార్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఐకెపిసిసి శేఖర్ కొంగరి లక్ష్మీ నరసమ్మ మరియు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సాయి ట్యూటోరియల్ విద్యార్థులు ఘనవిజయం

### - ఉరవకొండ మండల టాఫర్ గా నక్షత్ర

### - విద్యార్థినిని అభినందించిన ట్యూటరియల్ యాజమాన్యం

ఉరవకొండ మే 1 విజన్ ఆంధ్ర): ఉరవకొండ పట్టణంలోని సాయి బాబా గుడి సమీపంలో ఉన్న శ్రీ సాయి ట్యూటరియల్ విద్యార్థిని నక్షత్ర రెండు రోజుల క్రితం వెలువడిన పదవతరగతి పరీక్షలలో 600మార్కులకు గాను 578మార్కులు సాధించి మండల టాఫర్ గా సత్తా చాటడంతో ట్యూటరియల్ వ్యవస్థాపకులు రాము సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తమ ట్యూటరియల్ విద్యార్థులు దాదాపు పది మంది విద్యార్థులు ఐదు వందల పై చిలుకు మార్కులు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో జిల్లా స్థాయిలో మా విద్యార్థులు విజయం సాధిస్తారని రాము ధీమా వ్యక్తం చేసారు. అనంతరం సత్తా చాటిన విద్యార్థులను అయన అభినందించారు.



# భక్తిశ్రద్ధలతో హనుమంతుని, గరుత్మంతుని విగ్రహ ప్రతిష్టాపన

### కూకట్ పల్లి రామాలయంలో వైభవంగా వేడుకలు: పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం, బిజెపి నేత రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్, మే 1 (విజన్ ఆంధ్ర): కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని రామాలయం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన హనుమంతుని మరియు గరుత్మంతుని విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రముఖ నాయకులు , ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రతిష్టాపన**

వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ, శాస్త్రోక్తంగా విగ్రహాలకు ప్రాణప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్, గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి - లక్ష్మి దంపతులు ప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక చింతన సమాజ శ్రేయస్సుకు



తోడ్పడతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రావుల శేషగిరి తో పాటు ప్రముఖ నాయకులు పి. శ్రీనివాసరెడ్డి, ఇతర ముఖ్య నేతలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

# ఘనంగా మేడే వేడుకలు

నల్లబెల్లి,మే1 (విజన్ ఆంధ్ర) : మండలంలోని అన్ని గ్రామాల్లో మేడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఏఐటీయుసీ, ఎంసీపిఐ(యు),సీఐటీయు,కార్మిక సంఘాలు,పంచాయతీ కార్మికులు,వ్యవసాయ కూలీలు,భవన నిర్మాణం కార్మికుల ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామంలో ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి ఎర్రజెండాలను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, సీపిఐ జిల్లా కౌన్సిల్ చింతకింది కుమారస్వామి,మండల సీపీఐ కార్యదర్శి బట్టు సాంబయ్య,,దామ సాంబయ్య, మండల నాయకులు మామిండ్ల పెద్ద అయిలయ్య, పరికి కోర్నేలు కందిక రమేష్,కడియాల క్రాంతి కుమార్,రజక సంఘం డివిజన్ కార్యదర్శి వైనాల వీరస్వామి, రజక సంఘం గ్రామ అధ్యక్షుడు రాపాల లక్ష్మి నారాయణ,

కనకం సాల్మన్ ,జక్కుల రవి ,భూస కుమారస్వామి,రావుల రవి,ఓదెల రవి, నాగెల్లి సాగర్, కనుకం మహేష్ ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు పరికి రత్నం, గ్రామపంచాయతీ సంఘం గౌరవ అధ్యక్షులు జన్ను సుదర్శన్, అధ్యక్ష కార్యదర్శులు మామిడిపల్లి సంపత్,శనిగరం చిరంజీవి,



మండల కమిటీ కనుకం రాజు, లోనే లింగయ్య, చింతల కరుణ, యశోద,మామిడిపల్లి రవి, మోహన్ సింగ్,కనుకం కోర్నేలు, హామాలీ యూనియన్ నాయకులు కనుకం బాబు,పరికి ప్రకాష్ , పెద్ద ఎత్తున మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గోవాహనం పై స్వామి వారు ఊరేగింపు

ఉరవకొండ మే 1 (విజన్ ఆంధ్ర): ఉరవకొండ మండల పరిధిలోని పెన్నాహోబిలంలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవంలో భాగంగా శుక్రవారం స్వామివారు గోవాహనం మీద భక్తులకు ఆలయ మాడవీదులలో దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమేష్ బాబు, సిబ్బంది, అర్చకులు భక్తులు పాల్గొన్నారు.



# కార్మిక హక్కుల రక్షణకు మే డే స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి

## - ఏఐటీయూసీ నాయకులు కే. రామస్వామి, వడ్ల సత్యనారాయణ

చేవెళ్ల,మే 01 (విజన్ ఆంధ్ర): కార్మికులు తమ హక్కులను కాపాడుకోవాలంటే మే డే స్ఫూర్తితో ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలిని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే. రామస్వామి పిలుపునిచ్చారు. 141వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా చేవెళ్ల ప్రాంతంలోని అనెక్స్ గ్లాస్ కంపెనీలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే. రామస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచీకరణ ప్రభావంతో కార్మిక హక్కులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. త్యాగాలతో సాధించిన హక్కులను పరిరక్షించుకోవడానికి కార్మికులంతా ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని సూచించారు. ఎనిమిది గంటల పని విధానాన్ని బలహీనపరిచి 12 గంటల విధానాన్ని అమలు చేసే ప్రయత్నాలను వ్యతిరేకించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి పాత 29 చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం




రూ.26,000 ఇవ్వడంతో పాటు కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్, గ్రాట్యుటీ వంటి హక్కులను పూర్తిగా అమలు చేయాలని కోరారు. 8 గంటల పని దినం కోసం అమెరికాలోని చికాగోలో జరిగిన కార్మిక పోరాటాలను స్మరించుకుంటూ, ఆ త్యాగాల స్ఫూర్తితోనే మే డే ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోందన్నారు.

కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం కార్మిక వర్గానికి నష్టం కలిగిస్తోందని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలతో ముందుకెళ్తోందని ఆరోపించారు. పంచాయతీ, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ, బీమా వంటి సౌకర్యాలు లేకుండా శ్రమ దోపిడీ జరుగుతోందని అన్నారు. ప్రజా సమస్యలపై అసంతృప్తి పెరిగినప్పుడల్లా దృష్టి మళ్లించే చర్యలు తీసుకుంటున్నారని విమర్శిస్తూ, మే డే స్ఫూర్తితో భవిష్యత్ ఉద్యమాలకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏం. సత్తిరెడ్డి, దప్పు శివయ్య, బాబురావు, మాధవరెడ్డి, ఇంద్రారెడ్డి, పురుషోత్తం, మహేష్, శ్రీను, శ్రీకాంత్, రాజు, గోపాల్, కృష్ణ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పరిష్కారం పోరాడుదాం

## – సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా మేడే



విజన్ ఆంధ్ర హత్నూర : ప్రపంచ కార్మిక దీక్ష దినం మేడే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో హత్నూర మండలం దౌల్తాబాద్, కాసాల మల్కాపూర్ తుర్కల ఖానాపూర్ గుండ్ల మాచ్ నూర్ షాదుల్ నగర్ ముచ్చర్ల పన్యాల గ్రామాలు పలు పరిశ్రమలలో సిఐటియు. జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పి. మంగ,జిల్లా నాయకులు పి అశోక్ మాట్లాడుతూ 1886 సంవత్సరంలో చికాగో నగరంలో 8 గంటల పని దినం కావాలని డిమాండ్ చేస్తూ కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారని పోలీసుల కాల్పుల్లో ఏడుగురు కార్మికులు రక్తా తర్పణం చేశారని కార్మికులు పెద్ద ఎత్తున పోరాడి తమ హక్కులు సాధించుకున్నారని అన్నారు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని యాజమాన్యాలు తమ ఈష్టానుసారంగా పని గంటలు పెంచుకోవడానికి అవకాశం కల్పిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కనీస వేతనాలు అమలు కావటం లేదని అన్నారు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ ఎస్, ఐ పి ఎఫ్ మెడికల్ సౌకర్యం కల్పించాలని పెరుగుతున్న ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు

రాబోయే కాలంలో మే డేస్ఫూర్తితో సమస్యల పరిష్కారం కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శేఖర్ వీరేశం షబ్బీర్ పోచయ్య ఇంద్రసేన బిక్షపతి పరిశ్రమ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



### కానుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ మాలతి రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

చిన్న శంకరంపేట (విజన్ ఆంధ్ర )01:మండలం పరిధిలోని పలు గ్రామాల్లో తాసిల్దార్ మాలతి కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని దళారుల చేతిలో మోసపోవద్దని ప్రభుత్వం కొనుగోలు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ఇలాంటి లోటు పోట్లు లేకుండా తగు చర్యలు తీసుకుంటానని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ వినయ్ కుమార్ ఆకుల సంతోష నవీన్ కుమార్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఐకెపిసిసి శేఖర్ కొంగరి లక్ష్మీ నరసమ్మ మరియు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# చౌటకూర్ మండలంలో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

## – ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్

చౌటకూర్ మే 1 ( విజన్ ఆంధ్ర ) తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఐ టెక్నాలజీ మంత్రివర్యుల ఆదేశాల మేరకు చౌటకూర్ మండలంలోని గంగోజిపేట, చక్రియల్, వెండికోల్ పంచాయతీల పరిధిలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం ఎలాంటి అవకతవకలు లేకుండా కొనుగోలు చేస్తుందని తెలిపారు. దళారులను నమ్మి మోసపోకుండా ఉండాలని, నాణ్యత ప్రమాణాలను కట్టుస్నట్టుగా పాటించాలని సూచించారు. అవసరమైతే తర్పలిన్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్దేశమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, సంబంధిత గ్రామాల సర్పంచులు రొయ్య పార్టీ అనసూయ రాజశేఖర్, మల్లారెడ్డి అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, సుధాకర్, రైతులు, సెంట్రల్ రీఛార్జిలు తదితరులు పాల్గొన్నారు.

### సి బి ఎల్ కంపెనీ దగ్గర మే డే సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు**

చౌటకూర్ మే 1 ( విజన్ ఆంధ్ర) మే డే సందర్భంగా ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టి కార్మిక హక్కులకై మేడే స్ఫూర్తితో నిరంతర పోరాటం చేయాలని కేంద్రం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని లేనిచో పోరాటాన్ని మరింత ఉద్రిక్తం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ కార్మికులలో ఉత్సాహాన్ని నింపారు. తదానంతరం పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో సంగారెడ్డి కి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా ఉపాధ్యక్షులు పి బాగా రెడ్డి పర్మనెంట్ యూనియన్ కార్యదర్శి ప్రసన్న రావు జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సురేష్ పర్మనెంట్ యూనియన్ కాంట్రాక్టు యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనడం జరిగింది.

# ఉజ్వల భవిష్యత్తుకు 'బాల భరోసా' ఒక వరం-జిల్లా కలెక్టర్ అంకిత్.

## –మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఘనంగా "బాల భరోస"కార్యక్రమం.

భద్రాద్రి కొత్తగూడెం మే 01 (విజన్ ఆంధ్ర) : స్థానిక జిల్లా కేంద్రంలోని రామవరంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం లో జిల్లా సంక్షేమ అధికారిణి జె.స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి"బాల భరోస" కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అంకిత్ విచ్చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా,వారి ఎదుగుదలలో తలెత్తే లోపాలను తొలిదశలోనే గుర్తించి నివారించేందుకు 99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బాల భరోసా'కార్యక్రమం జిల్లా మహిళా శిశు సంక్షేమం మరియు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గతవారం రోజులుగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.అదేవిధంగా ముఖ్యంగా సున్నా నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని,పిల్లల్లో ఉండే,?న్యూరో డెవలప్మెంట్ (నాడీ వ్యవస్థ సంబంధిత)సమస్యలు,?శారీరక ఎదుగుదల లోపాలు,మానసిక వికాసంలో ఆలస్యం?వంటి అంశాలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వారికి మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని దానికి అనుగుణంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేసి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలన్నారు."బాల భరోస" కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సకాలంలో జోక్యం అని పిల్లలలో ఏవైనా లోపాలు ఉన్నట్లు గుర్తిస్తే,వెంటనే వైద్య నిపుణుల పర్యవేక్షణలో చికిత్స ప్రారంభించి,ఆ సమస్య తీవ్రతరం కాకుండా చూడాలన్నారు.ప్రతి చిన్నారి శారీరక మరియు మానసిక స్థితిని నిశితంగా పరిశీలించి,అవసరమైన వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించడం,చిన్నారులు ఆరోగ్యంగా,సంతోషంగా పెరిగేలా చూడటమే కాకుండా వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు.అదేవిధంగా జిల్లా సంక్షేమ అధికారిణి జె.స్వర్ణలత లేనినా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 2061 కేంద్రాలలో నమోదైన సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు అంగన్వాడి కేంద్రాలలో నమోదైన పిల్లలను ఆర్బిఎస్కే టీముల ద్వారా ముందస్తు అనారోగ్య గుర్తింపులో భాగంగా న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం ద్వారా జిల్లాలో ఉన్న 60000 మంది చిన్నారులను 42 ప్రశ్నల ద్వారా ఆన్లైన్ పోర్టల్లో వివరాలను నమోదు చేయడం జరిగిందని,దానికి అనుగుణంగా పిల్లల అభివృద్ధిలో వెనకడుగు, న్యూరో డెవలప్మెంట్ మరియు శారీరక లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి ఈరోజు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక పర్యవేక్షణతో కూడిన పరీక్షలు నిర్వహించడం జరిగిందని,ఈ ఒక్క అవకాశాన్ని సద్వినియోగం ఈరోజు మాత్రమే చేసుకోకుండా సూచించిన తేదీలలో క్రమం తప్పకుండా ఆరోగ్యపరీక్షలు నిర్వహించుకోవాలని,అంగనవాడి టీచర్లను సకాలంలో జోక్యం చేసుకొని స్థానిక ప్రాథమిక వైద్య కేంద్రాలలో చికిత్స అందించి పిల్లల సంపూర్ణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.ప్రతి చిన్నారి ఆరోగ్యంగా,సంతోషంగా,సురక్షితమైన భవిష్యత్తును నిర్మించే బాధ్యత మన అందరిపై ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు అందిస్తున్న సేవలను మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని సిబ్బందిని అడిగి తెలుసుకుని మెరుగైన సేవలు అందించాలని,మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని ప్రతి విభాగాన్ని పరిశీలించి సూచనలు జారీ చేయడం జరిగింది.తదుపరి "బేటి బచావో" కార్యక్రమంలో భాగంగా "భేటీ జన్మోత్సవ్"నిర్వహించి నెలలోపు జన్మించిన ఆడపిల్లలకు బేటి జన్మోత్సవ్ కిట్లను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ ప్రతాప్,డాక్టర్ వినోద్,నాగభూషణం,పీడియాట్రిషన్ డాక్టర్లు,జిల్లా స్థాయి ఆర్బిఎస్కే సిబ్బంది,నేషనల్ న్యూట్రిషన్ మిషన్ జిల్లా సమన్వయకర్త వి.సంపత్,సిడిపివోలు లక్ష్మీ ప్రసన్న,వెంకటరమణ,సూపర్వైజర్లు,అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఎంసీహెచ్ఆర్ డీలో మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సీనియర్ ఐపీఎస్ అధికారులు తరుణ్ జోషి, సుమతి, డీఎస్ చౌహాన్ , శిఖా గోయల్, అవినాష్ మహంతి, షానవాజ్ ఖాసీం.











# 5 న వేశాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ప్రారంభం...

### అమ్మవారి జాతర పోస్టర్లను ఆవిష్కరించిన టిడిపి జిల్లా టిడిపి నేతలు.....

### అంగరంగ వైభవంగా అమ్మవారి జాతర...



తిరుపతి, మే 1 : ఈనెల 5వ తేదీ నుంచి 12వ తేదీ వరకు శ్రీ వేశాలమ్మ జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు, టీటీడీ పాలక మండలి సభ్యులు పనబాక లక్ష్మి తెలిపారు. శుక్రవారం వేషాలమ్మ ఆలయంలో చైర్మన్ కామారం జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి జాతర మహోత్సవాల పోస్టర్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పనబాక లక్ష్మీ తో పాటు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షురాలు పనపాక లక్ష్మీ మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది అమ్మవారి జాతర మహోత్సవాలను గతంలో ఎన్నడూ లేని విధంగా చైర్మన్ కామారం జగదీష్ రెడ్డి తో పాటు పాలకమండలి సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించడంతోపాటు భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యారన్నారు. ఐదో తేదీ నుంచి 12వ తేదీ వరకు వేషాలమ్మ అమ్మవారి వేషాలతో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారన్నారు. అనంతరం ఆలయ చైర్మన్ కామారం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ ఏడు రోజులపాటు అమ్మవారి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికల రూపొందించామని చెప్పారు. విద్యుత్ దీపాలంకరణలతో పాటు రంగవల్లులు వేయిస్తున్నామని పేర్కొన్నారు. వేసవి నీ దృష్టిలో ఉంచుకొని అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చలువ పందిళ్లు కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరూ అమ్మవారి వేషాలు వేసుకొని అమ్మవారిని దర్శించుకుని ఆమె ఆశీస్సులను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, పుష్పావతి యాదవ్, దంపూరి భాస్కర్ యాదవ్, కృష్ణ యాదవ్ తో పాటు విశ్వనాథం, ఆలయ పాలకమండలి సభ్యులు మధుర మీనాక్షి, వాణి, గంగా రాణి , శ్రీనివాసులు, నీలావతి, జయంతి, గురు ప్రసాద్, బాలాజీ, సుకుమార్, లోకేష్ లు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు నడింపల్లి శ్రీనివాసరావు, ఆలయ ఈవో మునిశేఖర్ పాల్గొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు అందరిని శాలువులతో ఆలయ చైర్మన్ కామాటం జగదీష్ రెడ్డి సత్కరించారు. అమ్మవారి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



బద్వేలు, మే 01 (విజన్ ఆంధ్ర) నియోజకవర్గంలోని అట్లూరు మండలం, కుంభగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్.వెంకటాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను అందజేశారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి అర్హుడికి పథకాల లబ్ధి కుందేల కృషి చేస్తోందని తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు యువ నాయకుడు మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు క్వాంటం వ్యాలీ, గూగుల్ వంటి ప్రముఖ సంస్థలను రాష్ట్రానికి ఆహ్వానిస్తూ పెట్టుబడులు తీసుకువస్తున్నారని తెలిపారు. “సూపర్ సిక్స్” పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన శ్రీ నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు తమ సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపుతున్నందుకు శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, చెరుకూరి రవి, అట్లూరు మండలం నాయకుడు రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, స్థానిక నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పూలె--పెరియార్--అంబేద్కర్ వేదిక ఆధ్వర్యంలో మేడే వేడుకలు

బెల్లంపల్లి, మే 1 విజన్ ఆంధ్ర అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా బెల్లంపల్లిలో పూలె--పెరియార్--అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని మహనీయుల విగ్రహాల వద్ద జెండా ఆవిష్కరణను ఎల్పుల కనకయ్య నిర్వహించారు.

ఈ సందర్భంగా వేదిక అధ్యక్షుడు గొడిసెల శ్రీహరి మాట్లాడుతూ, 1886లో అమెరికాలోని చికాగోలో జరిగిన కార్మిక ఉద్యమం ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా 8 గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని తెలిపారు. భారతదేశంలో ఈ హక్కులు అమలుకు చాలా కాలం పట్టిందన్నారు.

కార్మిక హక్కుల సాధనలో డా. బి.ఆర్. అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని ఆయన వివరించారు. 1942లో జరిగిన భారత కార్మిక సదస్సులో పని గంటలను 12 నుంచి 8 గంటలకు తగ్గించాలని ప్రతిపాదించి, వారానికి 48 గంటల పని విధానం అమలుకు మార్గం సుగమం చేశారని గుర్తు చేశారు.

అంబేద్కర్ కృషితో కార్మికులకు కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, ప్రసూతి ప్రయోజనాలు, ఈఎస్ఐ వంటి అనేక సంక్షేమ చట్టాలు అమల్లోకి వచ్చాయని తెలిపారు. 1936లో ఇండిపెండెంట్ లేబర్ పార్టీ స్థాపించి కార్మికుల కోసం ప్రత్యేకంగా పోరాడిన తొలి నాయకుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు.

మేడే సందర్భంగా కార్మిక హక్కుల కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రంగ ప్రశాంత్, అక్కు కృష్ణ, గొడిసెల చంద్రమౌళి, రవిరాజ్, ఉండ్రాల రవి, సుద్దాల నర్సయ్య, కన్నూరి సమ్మయ్య, రామ్ లక్ష్మీనారాయణ, కుశ్నపెల్లి రాజలింగు, దాసరి బాణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ' ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి సత్కారం '



ఇబ్రహీంపట్నం, మే 1 (విజన్ ఆంధ్ర ) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పోచారం గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా వెళ్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని శుక్రవారం మంగళపల్లి చౌరస్తా వద్ద ఆదిభట్ల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెనమోని రమేష్, కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం చెనమోని రమేష్ మాట్లాడుతూ....ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రూ.225 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం హర్షనీయమని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేయడం శుభపరిణామం అన్నారు. ప్రజా సంక్షేమానికి అహర్నిశలు పరితపించే గొప్ప నాయకుడు మల్ రెడ్డి రంగారెడ్డి అని కొనియాడారు. ప్రజలంతా ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో మహమ్మాయి దేవాలయ కమిటీ చైర్మన్ వట్నాల రాములు గౌడ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# చూసుకుంటూ రాసే పరీక్షలు ప్రశాంతం?

కామారెడ్డి బ్యూరో మే 1 (విజన్ ఆంధ్ర) కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న ఓపెన్ గా పరీక్షలు చూసుకుంటు రాస్తూన పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తున్నారు. ఒక్కొక్క విద్యార్థిని నుండి వెయ్యిల రూపాయలు వసూలు చేస్తూ, వారి పేర్లను తప్పుగా నమోదు చేస్తూ, మరో విధంగా వసూలు చేస్తూ జిల్లాలో ఇష్టారాజ్యంగా ఓపెన్ గా పరీక్షలు రాస్తున్నారు. కలెక్టర్, డి ఈ ఓ, కోఆర్డినేటర్ చూసిచూనట్టు వ్యవహరిస్తూ అక్రమంగా వసూలు చేస్తున్నారు.

# ఆంధ్ర ప్రగతికి ఆశాకిరణం రాష్ట్ర మంత్రి నారా లోకేష్

## టిడిపి లీడర్ డాక్టర్ కొంకుల రాంబాబు



కడప, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర)రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు మంత్రి నారా లోకేష్ తోనేనని బద్వేలు తెలుగుదేశం పార్టీ మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు డాక్టర్ కొంకుల రాంబాబు స్పష్టం చేశారు. బుధవారం మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించడం రాష్ట్ర ప్రగతికి సోపానం అని ఆయన అన్నారు. విజయవాడలో జరిగిన ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొని మంత్రి లోకేష్ కు పుష్పగుచ్ఛం అందించి స్వయంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను అభివృద్ధి పథంలో నడిపించేందుకు సరికొత్త చరిత్రకు మంత్రి లోకేష్ తో నాంది పలికారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి రాజకీయ వారసుడిగా తనదైన శైలిలో రాష్ట్ర ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు యువ గళం పాదయాత్రను కుప్పంలో ప్రారంభించి ఇచ్ఛాపురం వరకు 3132 కిలోమీటర్లు నడిచి ప్రజలను కలుసుకొని వారి కష్టాలను స్వయంగా తెలుసుకున్నారని కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐటి శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి స్వయం కృషితో తనకంటూ ప్రత్యేక గుర్తింపును మంత్రి నారా లోకేష్ తెచ్చుకున్నారని ఆయన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజల చెంతకు చేరుతున్నాయని ముఖ్యంగా పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాలకు నిదర్శనమని ఐటి విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ గూగుల్, టీవీఎస్, వంటి అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మార్చాలనే స్పష్టమైన విజన్ తో మంత్రి నారా లోకేష్ ముందడుగు వేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మనోభావాలను గుర్తించి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆయనను గౌరవించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు, మరియు ధన్యవాదాలు తెలుపు తున్నట్లు వారన్నారు.

మే డే శుభాకాంక్షలు తెలిపిన డా,, కొంకుల రాంబాబు

కార్మికులే దేశ ప్రగతికి మూలమనీ బద్వేలు మాజీ టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు డా,, కొంకుల రాంబాబు అన్నారు కార్మికుల శ్రమను గుర్తించి వారికి భరోసా కల్పించింది టిడిపి ప్రభుత్వమని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

- ప్రజలందరిని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి చల్లగా చూడాలి

**-ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి**

**-అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం**

**-పోచారం గ్రామంలో కళ్యాణానికి భారీగా తరలివచ్చిన భక్తులు**



ఇబ్రహీంపట్నం, మే 1 (విజన్ ఆంధ్ర ) : శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామంలో శ్రీలక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల నడుమ జరిగిన కళ్యాణంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో వేదపండితుల మత్రోచ్చరణలు, వాయిద్యాలతో కన్నుల పండువగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖ,శాంతులతో, పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో తాము భాగస్వాములు కావడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. లక్ష్మీ నరసింహస్వామి కృపతో పోచారం – కర్ణంగూడ గ్రామాలకు ఆధ్యాత్మిక వైభవం రావాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతతతోపాటు జీవితానికి సార్ధకత లభిస్తుందని అన్నారు. దేవాలయ భూములను రక్షించేందుకు తప్పకుండా కృషి చేస్తానని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో తొర్రూరు గ్రామంలో సొంత నిధులతో నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా దేవాలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మహిపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, చెనమోని రమేష్, పోచారం గ్రామ సర్పంచ్ తాళ్ళపల్లి వెంకటేష్, కర్ణంగూడ సర్పంచ్ వంగేటి తిరుమల్ రెడ్డి, పోచారం ఉపసర్పంచ్ కృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్ యాదవ్, వైస్ చైర్మన్ పులకంటి వెంకటరామిరెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్లు కాటం కృష్ణ గౌడ్, నల్లబోలు జంగారెడ్డి, పంది సుశీల మహేందర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న, కమిటీ సభ్యులు బోధాసు శ్రీనివాస్, కమిటీ సభ్యులు, భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

## సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామేల్



ఇబ్రహీంపట్నం, మే 1 (విజన్ ఆంధ్ర ) : మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై, సమాన పనికి సమాన వేతనంకై ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోడ సామేల్ అన్నారు. మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో మేడే సందర్భంగా 140వ మేడే ఉత్సవాలు సీఐటీయూ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామేల్ మాట్లాడుతూ... కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారానికి వచ్చిన గత 13 సంవత్సరాల నుండి కార్మిక వ్యతిరేక విధానాలను సిగ్గుగా అమలు చేస్తున్నదన్నారు. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 100 సంవత్సరాల క్రితం నుండి బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను కలిపి వేసి 4 లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చిందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్స్ అమల్లోకి తెస్తూ కార్మిక వర్గానికి సంఘం పెట్టుకునే హక్కు, సంఘటితమై హక్కు కనీస వేతనం అడిగే హక్కు పిఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధ సౌకర్యాలకు నోచుకోకుండా కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక కార్మిక వర్గం ఐక్యతగా పోరాడాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. దేశంలో సంఘటిత అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు లేక ఉద్యోగ భద్రత లేక చాలా ఇబ్బందికి గురవుతున్నారన్నారు. అమెరికా చికాగో నగరంలో 8 గంటల పని దినానికై ఉవ్వెత్తున కార్మిక వర్గం పోరాటం చేసి రక్త తర్పణంలో రక్తంలో తడిసిన గుడ్డని ఎర్రజండగా మే డే జెండా ఎగరడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సరళీకరణ నూతన విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు స్వప్న, సీహెచ్ ఎల్లేష్, మండల కన్వీనర్ పి.జగన్, సీపీఐ(ఎం) నాయకులు ముసలయ్య, వెంకటేష్, నూతనగంటి పురుషోత్తం, వీరేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ పేదల సంఘము ఆధ్వర్యంలో ఘనంగా మేడే జండల ఆవిష్కరణ

ఆసిఫాబాద్ ..మే 1 (విజన్ ఆంధ్ర ) కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో జైన్నూర్. సిర్పూర్ (యూ) లింగాపూర్. కెరమెరి. తిర్యాని. వాంకడి మండలాలతో పాటు జిల్లాలోని వివిధ మండలాలలో140 వ మేడే జెండాను ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుటికెల శంకర్ సిడం ధర్మ లు ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ డిఎస్ఓ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఘనంగా మేడే జెండాలను ఆవిష్కరించి చికాగోమృత వీరులకు ఒక నిమిషం మౌనం పాటిస్తూ, ఈ సందర్భంగా వారు మేడే ను ఉద్దేశించి మాట్లాడుతూ 140 మే డే సాక్షిగా మోడీ ప్రవేశపెట్టిన 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడు లను ఉపసంహరించుకునే వరకు పోరాటమే ఏకైక మార్గము, కేరళ, బెంగాల్, కర్ణాటక, రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు గణేష్. మాణిక్ రావు. నాగోరావ్. తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన



చేవెళ్ల,మే 01 (విజన్ ఆంధ్ర): గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి సహకరించాలని సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ అన్నారు. చేవెళ్ల మండల పరిధి రావులపల్లి గ్రామంలోని పిల్లల మర్రి చెట్టు, ఎల్లమ్మ చెరువు సమీపంలో ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆలయ నిర్మాణానికి చందనెల్లి రాజూ గౌడ్, కావాలి సత్యనారాయణ, పల్లె సత్యనారాయణ, తలారి జంగయ్య, హరిజన్ నర్సిములు, చందనెల్లి భాస్కర్ దాతలుగా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనూష అంజన్ కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్ పాల్గొన్నారు. వార్డ్ సభ్యులు గోటూరి మల్లీశ్వరి హనుమంత్, కౌకుంట్ల జ్యోతి వెంకటేష్, కుమ్మరి గోపాల్ హాజరయ్యారు. మాజీ వార్డ్ సభ్యులు కావాలి సత్యనారాయణ, బుద్ధనోల కుమార్, చందనెల్లి రవీందర్ గౌడ్, కుమ్మరి వెంకటయ్య, తంగడపల్లి లక్ష్మణ్ కుమార్, కె రాము, బొజ్జనల శంకర్ పాల్గొన్నారు.

## తాపి మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**- తాపి మేస్త్రి సంఘం అధ్యక్షుడు తులసిరామ్ నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం.**

**- హాజరైన ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్మికులు.**

నందిగామ:మే 01(విజన్ ఆంధ్ర న్యూస్): మేడే ను పురస్కరించుకొని నందిగామ మండల శివజ్యోతి తాపి మేస్త్రి సంఘం అధ్యక్షుడు తులసిరామ్ నాయక్ మండల కేంద్రమైన నందిగామ గ్రామంలో జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ,మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందిగామలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్నామని,కార్మికులు అపోహలు వీడి కలసి కట్టుగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,నాయకులు జిల్లెల బాల్ రెడ్డి, కొమ్ము వెంకటయ్య,పిట్టల రాములు,తాపి మేస్త్రి సంఘం ఉపాధ్యక్షుడు కృపానందం, ప్రధాన కార్యదర్శి అర్జున్,సహాయ కార్యదర్శి నర్సింహ రావు,కోశాధికారి సుధాకర్ మరియు కార్మికులు వెంకటయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెక్రియల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వేముల**

చౌటకూర్ మే 1 ( విజన్ ఆంధ్ర) :–చౌటకూర్ మండలం పరిధిలోని చెక్రియల గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశోత్సవం ఘనంగా జరిగింది. వీరారెడ్డి గారి రాజేశ్వరి, విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ పాల్గొని గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నత్తి దశరథ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం, గృహప్రవేశం జరుపుకోవడం శుభపరిణామమని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, వచ్చే నెలలో రెండవ విడత ఇళ్లు అందుబాటులోకి వస్తాయని గ్రామస్తులకు వివరించారు. ఈ



కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, సర్పంచులు రోయ్యలపాటి అనసూజా రాజేశ్వర్ ,పార్కుల రామ్ రెడ్డి, గణేష్, మల్లారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, సుధాకర్, విష్ణువర్ధన్ రెడ్డి, నవనీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తి తో అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ కార్మికుల హక్కులకై ఉద్యమిద్దాం

**– తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం కన్వీనర్ పినపాక ప్రభాకర్.**

# హుస్నాబాద్ లో ఘనంగా మేడే ఉత్సవాలు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 1 : హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద 141వ మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ మేడే సందర్భంగా ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని ఎర్రజెండాను ఆవిష్కరించారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం అని కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్,
సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిల కుమారస్వామి, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,పొదిల కనుకస్వామి,
వంగొజు భాస్కర్, శివరాత్రి మల్లయ్య,పెద్ది నిర్మల, దొంతరబొయిన రజిత, దొంతరబొయిన రాజవ్వ,దండుగుల ఎల్లయ్య తగురం స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పురపాలక సంఘ కార్మికుల ఆధ్వర్యంలో మేడే సంబరాలు**

హుస్నాబాద్ పట్టణంలో హమాలి సంఘాల ఆధ్వర్యంలో కిరాణావర్తక సంఘం ఆధ్వర్యంలో పలు కార్మిక సంఘాలు మేలే సంబరాలు ఘనంగా నిర్వహించారు.పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 140వ మే డే సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్, గౌరవ అధ్యక్షులు గాదపాక రవీందర్, బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బిఎస్పి పార్టీ అధ్యక్షులు వెల్పుల రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం మాట్లాడుతూ ఎనిమిది మంది కార్మిక నాయకులు చికాగోలో చనిపోయి కార్మికులను వెట్టి చాకిరి నుండి విముక్తి చెల్లించిన గొప్ప రోజని, కార్మికుల జీవితాలలో వెలుగు నింపిన రోజని మాట్లాడటం జరిగిందన్నారు కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన కార్మికులు





కర్షకులు రైతులు అభివృద్ధి చెందటం లేదని ఆవేదన వ్యక్తం చేయడం జరిగిందన్నారు.ఈ దేశమును కార్మికులు రైతులు మాత్రమే నడుపుతున్నారని తెలిపారు. అప్పుల పాలైన దేశాన్ని కార్మిక వర్గమే తమ శ్రమ తో కాపాడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పురపాలక సంఘం కార్మిక సంఘం అధ్యక్షులు గడిపే సారయ్య,పైసా శ్రీకాంత్, గడిపేప్రశాంత్,, సతీష్, ప్రభాకర్ కార్మికులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి

బెల్లంపల్లి, మే 1 విజన్ ఆంధ్ర  బెల్లంపల్లి పట్టణంలోని 29వ వార్డులో లబ్ధిదారులు లావణ్య--చుక్కయ్య దంపతుల ఇంటి గృహప్రవేశాన్ని ప్రారంభంచి వారికి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు  బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు ఏర్పాట్లు నిర్వహించి  కొత్త ఇంటి ప్రారంభం ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ పథకాలతో పేదల స్వప్నాలు సాకారం అవుతున్నాయి. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని ఆమె  పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ, వార్డ్ కౌన్సిలర్ పున్నం చంద్రు, మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి: అల్లి దేవేందర్

చేవెళ్ల,మే 01 (విజన్ ఆంధ్ర): ప్రపంచ కార్మికులారా ఏకంకండి... బానిస సంకెళ్లు తప్ప పోయేదేమీ లేదు, అన్న కారల్ మార్క్స్ సిద్ధాంతంతో ముందుకు సాగాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పిలుపునిచ్చారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో శుక్రవారం మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికుల హక్కుల కోసం సిఐటియు నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్, గ్రామపంచాయతీ, భవన నిర్మాణ, ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమస్యలపై ఉద్యమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని మండల కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్, మండల కార్యదర్శి మాల చందు, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి.నరేష్, సిహెచ్ నరేష్, ఉపాధ్యక్షులు జనార్ధన్, సాయిలు, వెంకటయ్య, శ్రీను, మహేందర్, జయరాజ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు



# లేబర్ కోడ్ల రద్దు కై పోరాడుదాం...

### ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు వరదయ్య..

బోధన్, మే 01(విజన్ ఆంధ్ర) : ప్రపంచ కార్మికవర్గ పోరాటదినం 140వ మేడే ను పురస్కరించుకోని శుక్రవారం బోధన్ పట్టణంలోని ఇఫ్టూ  కార్యాలయం వద్ద ఎర్రజెండాను సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వరదయ్య ఆవిష్కరించారు. జెండావిష్కరణ అనంతరం వరదయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల రద్దుకై పోరాటం చేయాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. కార్పోరేట్ వర్గాల ప్రయోజనాల కోసమే కార్మిక చట్టాలను మార్చిందన్నారు. ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేట్ పరం చేశారని విమర్శించారు. సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీసవేతనం 26,000 రూపాయలు కార్మికులకు అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో

ఇఫ్టూ జిల్లా ప్రధానకార్యదర్శి

టి.సాయిలు, తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ గంగాధర్ గౌడ్, రాజ్ కూమార్, వినోద్, బండారి గంగాధర్, సాయాగౌడ్,

నారాయణ, శంకర్ గౌడ్, రాజేంధర్ గౌడ్, పల్లవి, శ్రీనివాస్, వెంకట్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# కన్నకూతురిపై అఘాయిత్యం

**కామాంధుడైన తండ్రికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష!**

**ఏడాదిలోపే తీర్పు వెలువరించిన మేడ్చల్ ప్రత్యేక పోక్సో కోర్టు**

**పోలీసుల పకడ్బందీ దర్యాప్తుకు నిదర్శనం.. బాధితురాలికి రూ. 3 లక్షల పరిహారం**

జీడిమెట్ల, మే 01 (విజన్ ఆంధ్ర): రక్తసంబంధాన్ని మరిచి, కన్నకూతురిపైనే అఘాయిత్యానికి ఒడిగట్టిన ఒక కిరాతక తండ్రికి న్యాయస్థానం తగిన శాస్తి చేసింది. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ దారుణ ఘటనలో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ మేడ్చల్ జిల్లాలోని ప్రత్యేక పోక్సో కోర్టు శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. ఏడాది తిరగకముందే కేసును తార్కిక ముగింపుకు చేర్చి, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చేసిన పోలీసు యంత్రాంగాన్ని బాధితురాలి బంధువులు, స్థానికులు అభినందిస్తున్నారు. గత ఏడాది మే నెలలో, బీహార్ రాష్ట్రానికి చెందిన అస్గర్ అలీ (36) తన సొంత కుమార్తెపైనే లైంగిక దాడికి పాల్పడ్డాడు. నిందితుడు జీడిమెట్లలోని సుభాష్ నగర్ ప్రాంతంలో కూలీ పనులు చేస్తూ నివసించేవాడు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును అత్యంత ప్రాధాన్యత కలిగినదిగా పరిగణించిన గౌరవ మేడ్చల్ ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి కె. వెంకటేష్, నిందితుడిపై మోపబడిన ఆరోపణలు సాక్ష్యాధారాలతో సహా నిరూపితమైనట్లు ప్రకటించారు. పకడ్బందీ ఆధారాలను పరిశీలించిన అనంతరం నిందితుడికి  భారతీయ న్యాయ సంహిత, పోక్సో చట్టాల కింద: వివిధ సెక్షన్ల కింద నిందితుడికి గరిష్టంగా 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, 35,000 రూపాయల జరిమానా విధించారు. అంతేకాకుండా బాలిక భవిష్యత్తు, మానసిక స్థితిని దృష్టిలో ఉంచుకుని 3,00,000 (మూడు లక్షల రూపాయల) పరిహారం అందజేయాలని ప్రభుత్వం, న్యాయస్థానం ఆదేశించింది.

పోలీసుల సమర్థతకు నిదర్శనం:

ఈ కేసులో దర్యాప్తు అధికారి, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్  గడ్డం మల్లేష్ నేతృత్వంలో పోలీసులు శాస్త్రీయ ఆధారాలను సేకరించి, అత్యంత వేగంగా దోష పత్రాన్ని (ఛార్జ్ షీట్) దాఖలు చేశారు. ఏడాది లోపే విచారణ ముగించి శిక్ష పడేలా చేయడంలో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. ప్రభాకర్ రెడ్డి, కోర్టు విధుల అధికారి  జె. శ్రీనివాస్, లైజన్ ఆఫీసర్ లి యు. మౌనిక, సమన్ల విభాగం నుండి  బి. నాగరాజు కీలక పాత్ర పోషించారు. నేరస్తులు ఎంతటి వారైనా చట్టం ముందు తలవంచక తప్పదని ఈ తీర్పు మరోసారి నిరూపించింది. ముఖ్యంగా మైనర్ బాలికలపై జరిగే నేరాల్లో పోలీసులు చూపుతున్న చొరవ నేరస్తుల గుండెల్లో వణుకు పుట్టిస్తోంది.

# బాచుపల్లిలో ఎర్రజెండా రెపరెపలు: మేడే వేడుకల్లో కార్మిక గర్జన!

### - సామ్రాజ్యవాదంపై పోరు సాగించాలి: సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య పిలుపు

నిజాంపేట్/బాచుపల్లి, మే 1 (విజన్ ఆంధ్ర): ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా బాచుపల్లి మండల పరిధిలో సిఐటియు ఆధ్వర్యంలో వేడుకలు అట్టహాసంగా జరిగాయి. నిజాంపేట్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య ఎర్రజెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి సుందరయ్య భవన్ వరకు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ అధ్యక్షతన జరిగిన 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి' సభలో వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

సభనుద్దేశించి వీరయ్య మాట్లాడుతూ, 1884లో చికాగో కార్మికులు 8 గంటల పని దినం కోసం చేసిన పోరాట ఫలితమే నేటి మేడే అని గుర్తుచేశారు. కార్మికుల రక్తం సాక్షిగా ఉద్భవించిన ఎర్రజెండా, నేడు పెట్టుబడిదారీ వ్యవస్థపై పోరాటానికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. 140




ఏళ్ల క్రితం 8 గంటల పని కోసం పోరాటం జరిగితే, నేడు మోడీ ప్రభుత్వం కార్మికులను మళ్లీ 12 గంటల బానిసత్వంలోకి నెట్టేలా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని మండిపడ్డారు. "కార్మికుల హక్కుల కోసం పోరాడుతుంటే వారిని అల్లరి మూకలుగా హేళన చేయడం సిగ్గుచేటు. కేవలం కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేస్తున్నాయి అని" వీరయ్య అన్నారు.

అమెరికా పెత్తనంపై ఆగ్రహం.. పెరిగిన ధరలపై హెచ్చరిక

అమెరికా వంటి సామ్రాజ్యవాద దేశాలు ఇరాన్, వెనిజులా వంటి దేశాలపై చేస్తున్న దాడుల వల్ల ప్రపంచవ్యాప్తంగా నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధాల వల్ల సామాన్య ప్రజలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ అంశంపై ప్రధాని మోడీ మౌనం వహించడం దుర్మార్గమని విమర్శించారు. సోషలిస్టు వ్యవస్థతోనే కార్మికులకు విద్య, వైద్యం, సమాన హక్కులు సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు.

మండల వ్యాప్తంగా మిన్నంటిన ఉత్సాహం

బాచుపల్లి మండలంలోని మున్సిపల్, అలీఫ్, బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియా, ఆటో, తోపుడు బండ్లు, భవన నిర్మాణ యూనియన్ల ఆధ్వర్యంలో వివిధ చోట్ల మేడే జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాచుపల్లి మండల కార్యదర్శి బి. వెంకటరామయ్య, మున్సిపల్ యూనియన్  అధ్యక్షులు వెంకట రాజ్యం, సీనియర్ నాయకులు నాగభూషణ్, మండల నాయకులు పెంటయ్య, పి.స్వామి, పెద్దాపురం భాస్కర్, బాల పీర్, నరసింహ, ఎల్లమ్మ, బాల వెంకటేశ్వర్లు, లింగమ్మ, లక్ష్మి, నాగరాజు, ఏడుకొండలు, వెంకటేష్ తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం..

## ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, వంటేరు ప్రతాప రెడ్డి



కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి అనుగ్రహం అన్ని వర్గాల ప్రజలపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దేవి రవీందర్, కోల సద్గుణ, స్థానిక సర్పంచ్ ఆకుల భద్రప్ప, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కోరే చరణ్, ఇరుసాల కర్ణాకర్, వార్డు సభ్యులు కోరే రాజమణి, కోరే నాగరాజు, నేరెళ్ల చంద్రకళ, అంజయ్య, అహ్మద్, మల్లారెడ్డి, ఈశ్వరప్ప, చంద్ర మౌళి, నవీన్, కొమురయ్య, భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక వర్గం ఐక్యతకు ప్రతీక 'మేడే'

**--మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.**

**--సిఐటియు నాయకులు శ్రీనివాస్.**



తాండూరు, మే 1 (విజన్ ఆంధ్ర) : శ్రామిక వర్గం ఐక్యతకు ప్రతీక 'మేడే' అని మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు నాయకులు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం తాండూరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర, మున్సిపల్ కార్యాలయం దగ్గర తాండూర్ వ్యవసాయ మార్కెట్ దగ్గర ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ సోమశేఖర్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి శరణప్ప మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గ చరిత్రలో మే1వ తేదీ, ఒక సాధారణ రోజు కాదని అది కార్మికుల చెమట, త్యాగం, పోరాటం, ఐక్యతకు ప్రతీక ఎనిమిది గంటల పని దినం కోసం చికాగో వీధుల్లో ప్రాణాలు అర్పించిన కార్మికుల స్ఫూర్తిని గుర్తు చేసే రోజు కార్మికులకు హక్కులు ఎవరూ దానం చేయలేదని, పోరాడితేనే సాధించుకోవచ్చని నేర్పిన చారిత్రక మైన రోజు మేడే అన్నారు. మేడే కేవలం జ్ఞాపక దినం కాదు కార్మిక వర్గ భవిష్యత్తు కోసం కొత్త సంకల్పం తీసుకునే పోరాట దినం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం నేడు దేశంలో అమల్లోకి తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులపై తీవ్రమైన దాడికి గురిచేస్తున్నాయని దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను ఒకే గొడుగుకిందకి తెచ్చినట్టు చెప్పినా అసలు ఉద్దేశం యజమానులకు మరింత స్వేచ్ఛ ఇవ్వడం కార్మికులను మరింత అసురక్షిత పరిస్థితుల్లోకి పెట్టడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తాండూర్ మున్సిపల్ వర్కర్స్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ అధ్యక్షులు కే రాములు వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ ప్రధాన కార్యదర్శి డి వెంకట్ తాండూర్ వ్యవసాయ మార్కెట్ హమాలి యూనియన్ అధ్యక్షులు ఎం అంజప్ప కార్యదర్శి నరసింహులు కోశాధికారి బాలప్ప మున్సిపల్ కార్మికులు హమాలి కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు వెంకటప్ప వెంకటేష్ నర్సిములు జిలాని లక్ష్మీ అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్

బెల్లంపల్లి, మే 1 విజన్ ఆంధ్ర అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా తెలంగాణ మున్సిపాలిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉ ందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల శ్రమతోనే సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వీరేటి రాజన్న, రాళ్లబండి సురేష్, కారంగుల రామస్వామి, తోటపల్లి రమేష్, బండారి అశోక్, మోసం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుంది

**- జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ.**

**- చంద్రయాన్ గూడలో సి.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.**

**- టోర్నమెంట్‌ను ప్రారంభించిన సర్పంచ్ కొమ్ము కృష్ణ.**



నందిగామ:మే 01(విజన్ ఆంధ్ర న్యూస్): క్రీడాలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని,యువత క్రీడలలో రాణించాలని నందిగామ సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ యువతకు సూచించారు. నందిగామ మండల పరిధిలోని చంద్రయాన్ గూడ గ్రామంలో సి.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభించిన కార్యక్రమానికి సర్పంచుల సంఘం అధ్యక్షులు కొమ్ము కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై టాస్ వేసి బ్యాటింగ్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు ఈ సందర్భంగా కొమ్ము కృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకు ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. యువత గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కావడంతో యువతలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,వార్డు సభ్యులు చేరసాని నరసింహ,పట్నం కృష్ణ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పిట్టల రాములు,బి.కృష్ణ, రామస్వామి,మహేందర్ రెడ్డి,శ్రీను,శ్రీశైలం మరియు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నాం

**- హుస్నాబాద్ ఆర్టీసీ డిపోలో మేడే ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం**

**- శ్రీ రేణుక అమ్మవారి మహోత్సవంలో పాల్గొని అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 1 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తను కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం నుండి రేణుకా శ్రీ ఎల్లమ్మ ఉత్సవాలు ప్రారంభంలో మంత్రి పాల్గొన్నారు. నెల రోజుల పాటు సాగనున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ ఉత్సవాల్లో తెలంగాణ జిల్లాల నుండి లక్షలాదిగా భక్తులు పాల్గొన్నారు. శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం సందర్భంగా మంత్రి అమ్మవారికి పట్టు వస్త్రాలుసమర్పించారు. కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ లు , ఆర్డీవో రామ్మూర్తి , ఆర్టిఏ మెంబర్ సూర్య వర్మ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ,ఆలయ ఈవో కిషన్ రావు ,మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు , కమిటీ సభ్యులు,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ ఆర్టీసీ బస్ డిపో లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులతో కలిసి మేడేవేడుకలు నిర్వహించారు.



ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి. ప్రపంచ కార్మికులకు శ్రమైక జీవులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహా లక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని,ఆనాడు ఆపరేషన్ లాస్ నుండి లాభాల్లోకి వస్తుంది అంటే మహా లక్ష్మీ పథకం ద్వారానేఅన్నారు. 140 సంవత్సరాలుగా ఏదో ఒక హక్కు డిమాండ్ తో మే డే జరుపుకుంటున్నామని,ఆర్టీసీ కార్మికులు సమ్మెకి వెళ్తే వారి ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బట్టి విక్రమార్క సారథ్యంలో నేను ,మంత్రులు శ్రీధర్ బాబు ,వివేక్ వెంకట్ స్వామి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కార్మిక సంఘాలతో 15 గంటల పాటు చర్చించి వారి అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. చరిత్రాత్మక నిర్ణయం తీసుని ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం,కార్మిక సంఘాల ఎన్నికలు కార్మికులకు 11 శాతం పీఆర్సీ ప్రకటించిందన్నారు. త్వరలోనే కార్మిక సంఘాల ఎన్నికలు జరిపి,గుర్తింపు పొందిన సంఘం అధికారుల కమిటీ విలీన ప్రక్రియ పూర్తి చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు,సన్న బియ్యం పంపిణీ,నూతన రేషన్ కార్డులు పంపిణీ,ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మీ సమస్యల పరిష్కారం కోసం రవాణా శాఖ మంత్రిగా ప్రభుత్వానికి వారధిగా ఉంటానన్నారు.